వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 7
ఆదివారం, జూన్ 25, 2023



## 30 నుంచి పీజీ ప్రవేశపరీక్ష

### 25 నుంచి అందుబాటులో హాల్‌టికెట్లు

హైదరాబాద్: స్టేట్ లెవల్ కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీజెట్)-2023 ఈనెల 30 నుంచి జూలై 10వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు పరీక్షల కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు ఎంఏ, ఎమ్మెస్సీ, లైబ్రరీ సైన్స్, ఎంఈడీ, ఎంపీఈడీలతో పాటు పీజీ డిప్లొమా, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్షలను నిర్వహించనున్నారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 30 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 45 సబ్జెక్టులకుగాను ప్రతిరోజు మూడు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ఈనెల 25 నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. సీపీజెట్-2023 కోసం ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ నుంచి 69,498 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.

# మమ్మల్ని పిలిచి.. కేటీఆర్‌కు అపాయింట్‌మెంట్ ఇస్తారా?

- అమిత షా వద్ద ఈటల, రాజగోపాల్‌రెడ్డి ఆవేదన
- మమ్మల్ని శరణార్థులని అంటున్నారు
- ఇందుకు బండి సంజయ్ కూడా కారణమే
- మాపై కాంగ్రెస్ నుంచి ఒత్తిడి నిజమే
- బీఆర్ఎస్‌తో మెతక వైఖరి బీజేపీకి నష్టం
- కుమ్మక్కయినట్లు వార్తలు వస్తున్నాయి
- అలాంటిదేమీ లేదని ప్రజలకు చెప్పాలి
- ఈటల, రాజగోపాల్‌రెడ్డి స్పష్టీకరణ
- అమిత షా, నడ్డాతో ఢిల్లీలో సమావేశం
- భేటీకి హుటాహుటిన ఢిల్లీకి కిషనరెడ్డి



న్యూఢిల్లీ, జూన్ 24: తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకు బీజేపీ బలంగా కృషి చేస్తుందన్న స్పష్టమైన సంకేతాలను ప్రజలకు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. కేంద్ర హోంమంత్రి అమిత షాకు తేల్చి చెప్పారు. లేదంటే రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించడం కష్టమని వారు స్పష్టం చేసినట్లు తెలిసింది. శనివారం వారితో అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమై దాదాపు గంటకు పైగా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల, రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎసతో బీజేపీ కుమ్మక్కయినట్లు వార్తలు వస్తున్నాయని చెప్పారు. అలాంటిదేమీ లేదన్న విషయాన్ని బలమైన నిర్ణయాల ద్వారా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

అదీ కాకుండా.. ఓవైపు తమను ఢిల్లీకి పిలిచి, తమతో మాట్లాడుతూనే.. కేసీఆర్ కుమారుడు, తెలంగాణ మంత్రి కేటీఆర్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వడమేంటని వారు ప్రశ్నించారు. దీనివల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత విషయంలో ఈడీ, సీబీఐ మెతక వైఖరి అవలంబించాయని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వేగంగా నిర్ణయాలు తీసుకుంటేనే తాము పార్టీలో ఉంటామని వారు పరోక్షంగా చెప్పినట్లు సమాచారం. వారిద్దరితో సమావేశమైన తర్వాత అమిత్ షా.. పార్టీ కార్యాలయంలోనే చాలాసేపు గడిపారు, ఆ తర్వాత కేటీఆర్‌తో అమిత షా అపాయింట్‌మెంట్ రద్దయినట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇతర సమావేశాలున్నందువల్ల కేటీఆర్‌తో భేటీ రద్దయినట్లు ఈ వర్గాలు చెప్పాయి. బీజేపీలో చేరినప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో తాము విస్తృతంగా పనిచేస్తున్నామని, పార్టీని బలోపేతం చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. అమిత షాకు వివరించినట్లు తెలిసింది. కానీ, పార్టీ రోజువారీ కార్యకలాపాల్లో గానీ, సమావేశాల్లో గానీ తమకు ప్రా?ధాన్యమివ్వడం లేదని, తమను శరణార్థులని, దిక్కులేక వచ్చినవాళ్లమని ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ప్రస్తుత పార్టీ అధ్యక్షుడి పాత్ర కూడా ఉందంటూ బండి సంజయ్‌పై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సకాలంలో చర్యలు తీసుకుని పార్టీని బలోపేతం చేసి ఉంటే పార్టీలో మరిన్ని చేరికలు ఉండేవని, కానీ.. తమకే ప్రాధాన్యం లేనప్పుడు ఇతరులను పార్టీలోకి రమ్మని ఎలా చెబుతామని వారు చెప్పినట్లు తెలిసింది. కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసేందుకు తాము బీజేపీలో కి వచ్చామని, కానీ.. బీజేపీకే రాష్ట్రంలో గెలవాలన్న చిత్తశుద్ధి లేకపోతే ఆ పార్టీలో ఉండి ప్రయోజనమేంటని తమ మద్దతుదారులు, ప్రజలు అంటున్నారని వారు వివరించారు. కాంగ్రెస్ లో చేరాల్సిందిగా తమపై బలంగా ఒత్తిడి ఉందని, అయినా

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణకు నడ్డా

హైదరాబాద్, జూన్ 24, (వాయిస్ టుడే): జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణకు రానున్నారు. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ హైక మాండ్ పార్టీ వ్యవహారాలను సెట్ చేసే పనిలో పడింది. ఆదివారం) ఉదయం పార్టీ నేతలతో నడ్డా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణకు రానున్నారు. ఈ పర్యటన ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పెద్దఎత్తున జన సమీకరణకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. నడ్డా మినిట్ టు మినిట్ ప్రతిపాదన షెడ్యూల్ ఖరారైంది. నాగర్‌కర్నూల్‌లో జరిగే బహిరంగ సభలో నడ్డా పాల్గొంటారు. మధ్యాహ్నం 12:45 గంటలకు నడ్డా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు.సంపర్క్ సే అభియాన్‌లో భాగంగా మధ్యాహ్నం 1:15 నుండి 2:30 గంటల వరకు నడ్డా ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులతో సమావేశమవుతారు.నడ్డా మధ్యాహ్నం 3:00 గంటలకు నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. నడ్డా సాయంత్రం 4:00 గంటల వరకు నోవాటెల్ హోటల్‌లో ఉంటారు.సాయంత్రం 4:15 గంటలకు నడ్డా హెలికాప్టర్‌లో శంషాబాద్ విమానాశ్రయం నుంచి నాగర్ కర్నూల్ సభకు బయలుదేరి వెళతారు. సాయంత్రం 4:45 గంటలకు నాగర్ కర్నూల్ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు నాగర్ కర్నూల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభకు నడ్డా హాజరుకానున్నారు.

## స్కూల్ టైమింగ్స్ మార్పు..?

హైదరాబాద్, జూన్ 24, (వాయిస్ టుడే): తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల వేళలను మార్చాలని విద్యాశాఖ ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉన్నాయి. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.45 వరకు తెరిచి ఉంటాయి. హైదరాబాద్‌లో అయితే పాఠశాలలు కొంత సమయం ముందుగానే ప్రారంభమవుతాయి. అయితే ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులు, పొద్దున్నే నిద్రలేవరని ఉదయం 9.30 గంటలకు పాఠశాలలు తెరవాలని పలువురు ప్రజాప్రతినిధులు విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద పిల్లలు హైస్కూళ్లలో చదువుతున్నందున ఉదయం 9గంటలకే పాఠశాలను ప్రారంభించాలన్నారు. ప్రస్తుతం స్కూల్ టైమింగ్స్ విరుద్ధంగా ఉన్నాయని.. అందుకే వాటిని మార్చాలని కోరుతున్నారు. అన్ని పాఠశాలలు ఉదయం 9.30 లేదా 9.45 గంటలకు ప్రారంభించాలని వారు సూచిస్తున్నారు. వారి అభ్యర్థన మేరకు వేళల మార్పుపై ఎస్సీఈఆర్టీ అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. చదువు తర్వాత పాఠశాల సమయాల్లో మార్పులు ఉండవచ్చుమరోవైపు పాఠశాలల సమయాలను మార్చే అంశంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.



## పోడు రైతులకు 30 నుంచి పట్టాల పంపిణీ

- ఆసిఫాబాద్‌లో రైతులకు అందజేయనున్న సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఆధ్వర్యంలో పంపిణీ
- వెల్లడించిన మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్:** పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పుస్తకాల పంపిణీకి సర్వం సన్నద్ధమైంది. అర్హత ఉన్న రైతులకు పట్టాలను పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తారు. ఆ జిల్లాల్లో అర్హులైన గిరిజన రైతులకు పట్టాలను పంపిణీ చేస్తారు. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం

- మిగతా 2వ పేజీలో



## 28 నుంచి 'మేరా పోలింగ్ బూత్ సబ్‌సే మజ్బూత్'

### జూలై 3 వరకు కార్యక్రమాలు: సంజయ్

**హైదరాబాద్:** 'మేరా పోలింగ్ బూత్ సబ్‌సే మజ్బూత్'పేరుతో ఈనెల 28 నుంచి జూలై 3 వరకు పార్టీ కార్యకర్తలతో బీజేపీ పలు కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందులోభాగంగా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పోలింగ్‌బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రముఖ్‌గా, సభ్యులుగా బద్దం మహిపాల్ రెడ్డి, నరేందర్, డా.మాలతి, యశ్‌పాల్ గౌడ్, క్రాంతికుమార్ నియమితులయ్యారని ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. రాష్ట్ర కార్యాలయంలో శనివారం

2 లో

## గల్లీలో సిగపట్లు.. ఢిల్లీలో కౌగిలింతలు


2 లో

### ఎంతదాచినా దాగని బీఆర్ఎస్, బీజేపీల మైత్రి: షర్మిల

**హైదరాబాద్:** బీఆర్ఎస్, బీజేపీలు గల్లీలో సిగపట్లు పడి ఢిల్లీలో కౌగిలించుకుంటున్నాయని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీల అక్రమమైత్రి ఎంతదాచినా దాగదని శనివారం ఆమె ట్విట్టర్ వేదికగా విమర్శించారు.

# చేయూతనివ్వండి

- కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరీలకు కేటీఆర్ విజ్ఞప్తి
- శనివారం ఢిల్లీలో భేటీలో చర్చించిన రాష్ట్ర మంత్రి
- మెట్రో రెండో దశ విస్తరణకు ఆమోదం తెలపాలి
- పారిశుధ్య ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలి
- ఈ రబీ సీజన్ ఉప్పుడు బియ్యం సేకరణను 20 లక్షల టన్నులకు పెంచాలి
- గ్రామీణ ఉపాధి హామీ తరహాలో పట్టణ పేదల కోసం ప్రత్యేక పథకం తేవాలని విజ్ఞప్తి
- అమిత్‌షాతో జరగాల్సిన భేటీ చివరి నిమిషంలో రద్దు



**న్యూఢిల్లీ:** అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరింత ఆర్థిక చేయూత నిచ్చి తనవంతు అండగా నిలవాలని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, రహదారులు, మెట్రో రైలు విస్తరణ వంటి రంగాల్లో కేంద్రం సహకారం ఇవ్వాలని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రగతికి తోడ్పడా లని కోరారు. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసేందుకు ఢిల్లీకి వచ్చిన **మంత్రి కేటీఆర్.. శనివారం కేంద్ర ప్రజా పంపిణీ** వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ పూరీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు ధాన్యం సేకరణ,



## చిక్కిన చిరుత

- తల్లి చిరుతను పట్టుకునేందుకు బోను ఏర్పాటు
- నడక మార్గంలో యథావిధిగా భక్తులకు అనుమతి
- అలిపిరి-తిరుమల మధ్య ఫెన్సింగ్ ఏర్పాటు వీలుకాదు
- టీటీడీ ఈవో ధర్మారెడ్డి

2 లో



## ప్రజల ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశారు

- కేసీఆర్, మంత్రుల కుటుంబాలే బంగారమయ్యాయి
- సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ధ్వజం

2లో



## అధములు.. ప్రథముల్ని విమర్శిస్తారా?

- విపక్షాలపై మంత్రి హరీశ్‌రావు మండిపాటు
- టూరిస్టు నాయకులవి పనికిరాని మాటలు..
- నిలోఫర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ప్రారంభం
- ఇక జిల్లాల్లోనూ శిశువులకు సూపర్ స్పెషాలిటీ సేవలు

2లో



## ఉత్తమ్, జానాలతో రాక్రే భేటీ

- జానాతో కలిసి ఉత్తమ్ ఇంటికి..
- పార్టీ అంతర్గత వ్యవహారాలు, పొంగులేటి, జూపల్లి చేరికలపై చర్చ
- తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేసిన ఉత్తమ్

2లో



## దళితబంధు రెండో విడత 1.30 లక్షల మందికి

- లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ఆదేశం
- నియోజకవర్గంలో 1100 మందికి
- సీఎస్ కోటాలో 200 మందికి ..
- తొలి విడతలో 38,323 మందికి
- రూ.10 లక్షల చొప్పున అందజేత
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి కొప్పుల కృతజ్ఞతలు

2 లో

హైదరాబాద్, జూన్ 24: దళితుల సముద్ధరణకు సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్న దళితబంధు పథకం రెండోవిడతను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో 1,100 మంది చొప్పున మొత్తం 1.30 లక్షల మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించింది. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 25 జూన్ 2023

# ప్రజల ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశారు

### కేసీఆర్, మంత్రుల కుటుంబాలే బంగారమయ్యాయి
### సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ధ్వజం

కేతేపల్లి/సూర్యాపేట రూరల్ : కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశారని, బాధల తెలంగాణగా మార్చారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీనీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. భట్టి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొప్పోలు నుంచి ప్రారంభమై రాత్రి భీమారానికి చేరుకుంది. భీమారంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో భట్టి మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. కొలువులు లేక నిరుద్యోగులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్, మంత్రుల కుటుంబాలు మాత్రమే బంగారమయ్యాయని, సామాన్యుడి జీవితం ఏమాత్రం మారలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్ ఉండేదని, నేడు పాలకుల తప్పిదాల వల్ల రూ.5 లక్షల కోట్లు అప్పులయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే మన బతుకులు బాగుపడతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. ధరణి పేరుతో స్వాధీనం చేసుకున్న 24 లక్షల ఎకరాల భూమిని తిరిగి పేదలకు పంచుతామన్నారు. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, పీసీసీ నేతలు దైదా రవీందర్, వేదాసు శ్రీధర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

#### భట్టి పాదయాత్రలో కార్యకర్తల ఘర్షణ

భట్టి విక్రమార్క పాదయాత్ర శనివారం రాత్రి సూర్యాపేట మండలంలోని వెదిరెవారిగూడెం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని మూసీ బ్రిడ్జిపై మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తన అనుచరులతో భట్టి విక్రమార్కకు గజమాల వేసి స్వాగతం పలికారు. అక్కడి నుంచి భట్టి పాదయాత్ర కుసుమవారిగూడెం వద్దకు చేరుకున్న సమయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి తన అనుచరులతో స్వాగతం పలికి బాణసంచా కాల్చారు. ఈ తరుణంలో దామోదర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. వెంటనే పోలీసులు స్పందించి ఘర్షణ పడుతున్న కార్యకర్తలను చెదరగొట్టారు.

## ఉత్తమ్, జానాలతో ఠాక్రే భేటీ

**జానాతో గంటపాటు భేటీ, జానాతో కలిసి ఉత్తమ్ ఇంటికి..**

**పార్టీ అంతర్గత వ్యవహారాలు, పొంగులేటి, జూపల్లి చేరికలపై చర్చ**

**తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేసిన ఉత్తమ్**

హైదరాబాద్: టీపీసీసీ ముఖ్య నేతలు కె.జానారెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి ఆయన కలిశారు. ముందుగా జూబ్లీహిల్స్‌లోని సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి నివాసానికి వెళ్లిన ఠాక్రే ఆయనతో గంటసేపు చర్చించారు. తర్వాత జానాతో కలిసి బంజారాహిల్స్‌లోని ఉత్తమ్ నివాసానికి వెళ్లారు. అక్కడ ముగ్గురు 40 నిమిషాలకు పైగా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ జరిగిందని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి.

#### చేరికల కమిటీ చైర్మన్ హోదాలో..

అదేవిధంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరే అంశంపైనా చర్చించారని సమాచారం. ఈనెల 26న ఢిల్లీకి రావాలని, రాహుల్‌గాంధీతో జరిగే పొంగులేటి, జూపల్లి సమావేశంలో పాల్గొనాలని జానా, ఉత్తమ్‌లను ఠాక్రే ఆహ్వానించినట్టు తెలిసింది. ప్రస్తుతం జానారెడ్డి టీపీసీసీ చేరికల కమిటీ హోదాలో ఉన్నారు. అయితే, పొంగులేటి, జూపల్లిలను పార్టీలోకి ఆహ్వానించే కార్యక్రమంలో ఆయన పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఇంచార్జి హోదాలో ఠాక్రే శనివారం జానాను కలిసి చేరికల అంశంపై చర్చించారు. తనతోపాటు తన కుమారుడు రఘువీర్‌రెడ్డి కూడా పార్టీ మారుతున్నారంటూ వచ్చిన వార్తలపై ఠాక్రేతో చర్చించిన జానా, ఆ వార్తలను ఖండించినట్టు సమాచారం.

#### నన్ను అసహనానికి గురి చేస్తున్నారు: ఉత్తమ్

ఆ తర్వాత జానా, ఠాక్రేలు ఉత్తమ్ నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా .. తనపై వస్తున్న నిరాధార వార్తల గురించి ఉత్తమ్ ఘాటుగా స్పందించినట్టు తెలిసింది. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా, ఎంపీగా పనిచేశానని, తన భార్య కూడా ఎమ్మెల్యేగా పని చేశారని, ఇంకా తమకు పదవులపై మోజు లేదని ఉత్తమ్ కుండబద్దలు కొట్టినట్టు తెలిసింది. అయితే, కొందరు నేతలు కావాలని తాను అసహనానికి గురయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని, తమ నియోజకవర్గాల్లో ఇతరుల పేర్లు పెట్టి సర్వేలు చేయిస్తూ.. ఎలాంటి సంకేతాలు ఇవ్వదల్చుకున్నారని ఆయన ప్రశ్నించినట్టు సమాచారం. తాను పార్టీని వీడి వెళ్లే ప్రసక్తే లేదని ఉత్తమ్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ నేతలంతా కలిసి పనిచేసేలా తీసుకోవాల్సిన చర్యల గురించీ ముగ్గురు నేతలు చర్చించినట్లు సమాచారం.

## చిక్కిన చిరుత

తిరుమల: అలిపిరి-తిరుమల మార్గంలో బాలుడిపై దాడికి పాల్పడిన చిరుత అటవీ శాఖ ఏర్పాటు చేసిన బోనులో చిక్కింది. శేషాచలం అటవీ ప్రాంతంలోని 7వ మైలు వద్ద రెండు ప్రదేశాల్లో రెండు బోన్లు పెట్టగా.. ఒక దానిలో శుక్రవారం రాత్రి 10.45 గంటలకు చిరుత చిక్కిందని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఆ చిరుతను టీటీడీ ఈవో అటవీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గురువారం రాత్రి అలిపిరి నడక మార్గంలో బాలుడిపై చిరుత దాడి చేసిందని తెలియగానే దానిని పట్టుకోవాలని నిర్ణయించామన్నారు. చిరుత వయసు ఏడాదిన్నర ఉంటుందని, అది పిల్లిని తరుముకుంటూ వచ్చి అవగాహన లేక పిల్లాడిని తీసుకెళ్లినట్టుగా గుర్తించామని అన్నారు.

#### చిరుతలు మనుషులపై దాడి చేయవు

చిన్న చిరుత కావడం వల్ల వేటపై అవగాహన లేక ఈ ఘటన చోటుచేసుకున్నట్టు అటవీ అధికారులు తెలిపారు. చిరుతలు మనుషులపై దాడి చేయవన్నారు. చిరుతను బంధించేందుకు రెండు ప్రాంతాల్లో బోన్లను ఏర్పాటు చేసి 150 ప్రాంతాల్లో సీసీ కెమెరాలను అమర్చామని తెలిపారు. శుక్రవారం రాత్రి 10.45 గంటలకు బోనులో చిరుత పడినట్టు సమాచారం వచ్చిందన్నారు. పట్టుబడిన చిరుతను 50 కిలోమీటర్ల అవతల అటవీ ప్రాంతంలో వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. తల్లి చిరుత కూడా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించామని, దానిని కూడా పట్టుకుంటామని చెప్పారు. శుక్రవారమే తల్లి చిరుత పట్టుబడేదని.. అయితే తగినంత ఆహారం దొరకడంతో అది రాలేదని గుర్తించామన్నారు. త్వరలోనే దాన్ని పట్టుకుని దూరంగా విడిచి పెట్టి భక్తుల్లో ఉన్న భయాందోళనలు తొలగిస్తామన్నారు.

#### నడక మార్గంలో వచ్చే భక్తులను ఆపబోం

చిరుత దాడి నేపథ్యంలో అలిపిరి-తిరుమల నడక మార్గాన్ని మూసివేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గాలి గోపురం నుంచి నరసింహస్వామి ఆలయం వరకు 200 మంది భక్తులకు ఒక సెక్యూరిటీ గార్డు చొప్పున కేటాయింపు ఒక గుంపుగా పంపుతున్నామని తెలిపారు. నడక మార్గంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కొందరు కోరుతున్నారన్నారు. జంతువులు తిరిగే అటవీ ప్రాంతంలో వాటి స్వేచ్ఛకు ఇబ్బంది కలిగించకూడదని, అటవీ శాఖ నిబంధనల మేరకే వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# మమ్మల్ని పిలిచి.. కేటీఆర్‌కు అపాయింట్‌మెంట్ ఇస్తారా?



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకూ తాము ఆ ఒత్తిళ్లను తట్టుకున్నామని వారు చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ మద్యం కుంభకోణంతో పాటు కేసీఆర్ అవినీతిపై కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పార్టీ చిత్తశుద్ధి పట్ల ప్రజల్లో అనుమానాలు పెరిగాయని వారు చెప్పినట్లు తెలిసింది. అయితే తమ అభిప్రాయాలను బీజేపీ అగ్రనేతలు వినడమే తప్ప.. వారి అభిప్రాయాన్ని స్పష్టంగా ఇంకా చెప్పలేదని ఇద్దరు నేతలు తమ అనుయాయులతో చెప్పినట్లు సమాచారం. అందువల్ల సమావేశం పట్ల తాము సంతోషంగా ఉన్నామని గానీ, లేమనిగానీ చెప్పలేమని అన్నట్లు తెలిసింది. గతంలో కూడా తమ అభిప్రాయాలను విన్నారని, ఈసారి వారు నిర్ణయాలు ప్రకటిస్తే తప్ప.. వారి పట్ల తమకు విశ్వాసం ఏర్పడదని చెప్పినట్లు సమాచారం. అయితే ఈటల, రాజగోపాల్‌రెడ్డి సూచనల ప్రాతిపదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించి నిర్ణయాలు ప్రకటిస్తామని మాత్రం అమిత్ షా చెప్పినట్లు తెలిసింది.

#### పార్టీ బలోపేతంపై చర్చలు జరిపాం..!

తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై పూర్తి స్థాయిలో సమగ్రంగా చర్చలు జరిగాయని ఈటల రాజేందర్ సమావేశం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో, పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలనే విషయంలో వివరంగా చర్చలు జరిపామని అన్నారు. కాగా, తామిద్దరమూ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల గురించి పార్టీ అధిష్టానానికి నిర్మొహమాటంగా వివరించామని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కుటుంబ దోపిడీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ద్వారానే లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు. ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు. కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభావం తగ్గినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ప్రజలకు మోదీ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసం ఉందని చెప్పామన్నారు. నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యమైనందువల్ల కొంత నష్టం జరిగిందని వివరించినట్లు చెప్పారు బిజెపి అదిష్టానం సానుకూలంగా స్పందించిందని, త్వరలో మంచి నిర్ణయాలు తీసుకుంటారన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఇక రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కేంద్ర హోంమంత్రి కలవడంలో ప్రాధాన్యం లేదని, అన్ని రాష్ట్రాల మంత్రులను ఆయన కలుస్తుంటారని అన్నారు. కేటీఆర్ బేటీకి రాజకీయ రంగు పులమకూడదన్నారు. కాగా, ఈ సమావేశం తర్వాత వారు.. కిషన్‌రెడ్డి కారులో ఆయన నివాసానికి వెళ్లి గంటకు పైగా అంతర్గత చర్చలు జరపడం గమనార్హం, బీజేపీ అధినాయకత్వం పిలుపు మేరకు కేంద్ర మంత్రి కిషనరెడ్డి శనివారం మధ్యాహ్నం హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. మహాజన సంపర్క్ అభియానలో భాగంగా ఉదయం పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. 11 గంటల ప్రాంతంలో ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో మిగతా కార్యక్రమాలను రద్దు చేసుకుని వెళ్లిపోయారు. రాష్ట్ర బీజేపీ చేరికల కమిటీ చైర్మన ఈటల రాజేందర్, మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో అమిత షా సమావేశంలో నేపథ్యంలో కిషనరెడ్డిని ఢిల్లీకి పిలిపించారు. కాగా, ఈటలతో పాటు తన ఢిల్లీ పర్యటన పదవులు అడిగేందుకు కాదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కీలక మార్పులు చేసే అవకాశం ఉన్నందునే తమకు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చిందని భావిస్తున్నట్లు చెప్పారు. పార్టీ మారుతానని తానెక్కడా చెప్పలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతి, ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ జాతీయ నాయకత్వం వైఖరిలో మార్పు వస్తే ఆలోచిస్తామన్నారు.

## పోడు రైతులకు 30 నుంచి పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం పట్టాల పంపిణీ చేసి అక్కడ జరిగే బహిరంగసభలో సీఎం ప్రసంగిస్తారు. వాస్తవానికి పట్టాల పంపిణీ ఈనెల 24న ప్రాథమికంగా ఖరారు చేసినప్పటికీ.. కొన్ని కారణాల వల్ల ఈనెల 30కి మార్చారు. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం ప్రకటన విడుదల చేశారు. పోడుభూముల్లో సాగుకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుంచి గిరిజనులు, ఆదివాసీల నుంచి దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించిన అధికారులు అర్హతలను ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,50,012 మంది రైతులు 4,50,601 ఎకరాల్లో సాగు చేసుకుంటున్నట్లు గుర్తించారు. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50,595 మంది రైతులు 1,51,195 ఎకరాల్లో సాగు చేసుకుంటున్నట్లు దర ఖాస్తులు సమర్పించారు. ఈ లెక్కన ఒక్కో రైతు సగటున 3 ఎకరాలు సాగు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మహబూబాబాద్ జిల్లాలో 24972 మంది రైతులు, ఆసిఫాబాద్ జిల్లాలో 15,254 మంది రైతులు దరఖాస్తులు సమర్పించారు. ఈ రైతులకు పట్టా పాసుపుస్తకాలు అందించేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆసిఫాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ పట్టాలను అందించిన తర్వాత ఇతర జిల్లాల్లో సంబంధిత జిల్లా మంత్రులు కూడా అదేరోజు పట్టాల పంపిణీ చేస్తారు.

## 28 నుంచి 'మేరా పోలింగ్ బూత్ సబ్‌సే మజ్బూత్'

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ పోలింగ్‌బూత్‌లో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ పార్టీ కార్యకర్తలనుద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మండల, పోలింగ్ బూత్‌ల స్థాయిలో ప్రజలు వీక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నాడు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించిన చీకటిరోజులను గుర్తుచేసుకుంటూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఎమర్జెన్సీ బ్లాక్‌డేను నిర్వహించాలని కోరారు. సమావేశంలో పార్టీనేతలు యెండల లక్ష్మీనారాయణ, యన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

# చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్‌లో చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు, ఎస్ఆర్‌డీపీ, లింకు రోడ్లు, పారిశుధ్యరంగంలో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కార్యక్రమాలపై వారితో చర్చించారు. అయితే శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కేటీఆర్ భేటీ జరగాల్సి ఉన్నా చివరి నిమిషంలో రద్దయింది. ఇందుకు గల కారణాలు తెలియరాలేదు. ఆదివారం ఉదయం కేటీఆర్ హైదరాబాద్‌కు తిరుగుపయనం కానున్నట్టు తెలిసింది.

**అదనపు బియ్యం సేకరణపై పీయూష్ గోయల్‌కు..**

ఇటీవలికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ముడిబియ్యాన్ని అందించే పరిస్థితులు లేవు. మైసూర్‌లోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సైతం గత రబీ సీజన్‌లో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి.. ఈ సీజన్‌లో అధికంగా పండించే ఎంటీయూ 1010 రకంలో 48.20శాతం విరుగుడు ఉందని నివేదిక ఇచ్చింది. ప్రస్తుత సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 66.11 లక్షల టన్నుల వరిని సేకరించింది. కానీ కేంద్రం 10.20 లక్షల టన్నుల పారా బాయిల్డ్ రైస్ తీసుకుంటామన్నది. అంటే 15 లక్షల టన్నుల ధాన్యానికి మాత్రమే అనుమతించింది. మిగతా 51.11 లక్షల టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి ముడి బియ్యంగా ఇవ్వాల్సిన పరిస్థితి. అలా ఇచ్చేందుకు ప్రతి లక్ష టన్నులకు రూ.42.08 కోట్లు చొప్పున.. 34.24 లక్షల టన్నుల బియ్యానికి రాష్ట్రంపై రూ.1,441 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అందువల్ల ఈ రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 20 లక్షల టన్నుల పారా బాయిల్డ్ ఫోర్టిఫైడ్ రైస్ తీసుకోవాలని కోరుతున్నాం.

## గల్లీలో సిగపట్లు.. ఢిల్లీలో కౌగిలింతలు

(మొదటి పేజీ తరువాయి)



బీజేపీపై సీఎం కేసీఆర్ తీరు సరిగా లేదని బిహార్ సీఎం నితీశ్ కుమార్ చెప్పేశారని, మరోవైపు శరద్ పవార్ అయితే ఏకంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్నారని...ఇంకానా మీ నాటకాలని షర్మిల ప్రశ్నించారు. బిహార్లో జరిగిన బీజేపీయేతర పక్షాల సమావేశానికి బీఆర్ఎస్‌కు ఎందుకు ఆహ్వానం అందలేదో సమాధానం చెప్పగలరా అని నిలదీశారు. తమిళనాడు మాజీ మంత్రిని రాక్షసంగా ఎలా అరెస్టు చేశారో దేశమంతా చూసిందని, అదే తెలంగాణ మంత్రుల మీద ఈడీ దాడులుంటాయి కానీ అరెస్టులు ఉండవని...బీజేపీ బీఆర్ఎస్ మైత్రికి ఇంతకంటే సాక్ష్యాలు అవసరం లేదని చెప్పారు. కాళేశ్వరం మీద తాను నిరంతరం పోరాటం చేస్తున్నా.. బీజేపీ మంత్రులు పనికిమాలిన ప్రకటనలు చేస్తారు తప్ప చర్యలుండవన్నారు.

# దళితబంధు రెండో విడత 1.30 లక్షల మందికి

(మొదటి పేజీ తరువాయి)

తొలి విడతలో హుజూరాబాద్ నియోజకవర్గంతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని వాసాలమర్రి గ్రామం, చింతకాని, తిరుమలగిరి, చారగొండ, నిజాంసాగర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా దళితబంధును అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ తర్వాత ప్రతి నియోజకవర్గంలో 100 దళిత కుటుంబాలకు ఈ పథకాన్ని విస్తరించింది. తద్వారా తొలి విడతలో 38,323 దళితకుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేసింది. దీంతో వారంతా వివిధ రకాల యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు.

#### రెండో విడత టార్గెట్ 1.30లక్షలు

దళితబంధుకు 2023-24 బడ్జెట్‌లో ఏకంగా రూ.17,700 కోట్ల నిధులను కేటాయించిన ప్రభుత్వం.. రెండో విడతలో ఈ పథకాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది. దీంతో హుజూరాబాద్ మినహా మిగిలిన 118 నియోజకవర్గాల్లో 1,100 కుటుంబాల చొప్పున మొత్తంగా 1,29,800 మందికి ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోటాలో మరో 200 దళిత కుటుంబాలు కలిపి మొత్తంగా 1.30 కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేయనున్నారు.

#### ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షణ

దళితబంధు పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ పోర్టల్‌తోపాటు యాప్‌ను కూడా రూపొందించింది. మొదటి విడతలో ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను ఇప్పటికే యూనిట్లవారీగా ఆన్‌లైన్‌లో పొందుపరిచింది. రాష్ట్రవ్యాప్తంగా దళితబంధు కింద ఎన్ని గ్రామాల్లో ఎంతమంది లబ్ధి పొందారు? వారి పేర్లు? ఎంచుకున్న యూనిట్లు? ఎప్పుడు ప్రారంభించారు? వాటి పురోగతి ఎలా ఉన్నది? తదితర అంశాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. రెండో విడతలోనూ ఈ పథకం అమలు తీరును ఆన్‌లైన్ ద్వారానే పర్యవేక్షించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారు. ఆ వివరాలతో కలెక్టర్లకు జాబితా అందజేశాక వారు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలతో కలిసి అర్హులను ఎంపిక చేస్తారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచిన తర్వాత ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ.10 లక్షల చొప్పున జమ చేస్తుంది. తదనంతరం యూనిట్ల గ్రౌండింగ్ చేపట్టాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారు.

#### సీఎం కేసీఆర్.. అభినవ అంబేద్కర్

దళితబంధు రెండో విడత అమలు కోసం ఉత్తర్వులు జారీచేసిన సీఎం కేసీఆర్‌కు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు కృతజ్ఞతలు తెలిపారు. దళితజాతి అభ్యున్నతికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను అభినవ అంబేద్కర్‌గా అభివర్ణించారు.

#### వచ్చే ఎనిమిదేండ్లలో ప్రతి దళిత కుటుంబానికి లబ్ధి: కొప్పుల

దళితబంధు పథకం రెండో విడతను ప్రారంభించేందుకు ప్రభు త్వం అనుమతించడంపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లబ్ధిదారుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటికే తొలి విడతలో దళితబంధు ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు గౌరవప్రదంగా జీవిస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం కింద రానున్న ఎనిమిదేండ్లలో ప్రతి దళిత కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. విపక్షాలు ఇకనైనా విమర్శలు చేయడాన్ని మానుకోవాలని కోరారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం ఎంత మాత్రం మంచిది కాదని హితవు పలికారు.

# రెండేళ్లు పూర్తి అయినా ఎస్ ఎన్ డి పి పనులు మూడో వంతు కూడా పూర్తికాకపోవడం సిగ్గుచేటు

## - టిపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి,జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి):-: 2020 అక్టోబర్ లో వచ్చిన వరదల వలన జరిగిన ఇబ్బందులు మరోసారి తలెత్తకుండా రూ.110 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఎస్ఎన్డీపీ పనులను పూర్తి చేయడంలో రాష్ట్ర సర్కార్ వైఫల్యం చెందిందని టిపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని బోడుప్పల్,పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం చూపేందుకు గాను రూ.110 కోట్లతో నిర్మించేందుకు చేపట్టిన ఎస్ఎన్డీపీ పనుల్లో నిర్లక్ష్యం, జాప్యానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ల ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరిలో రాష్ట్ర మునిసిపల్ మంత్రి కేటీఅర్ అట్టహాసంగా ప్రారంభించిన పనులు రెండేళ్లు పూర్తయినా మూడో వంతు పనులు కూడా పూర్తికాకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్ ఎన్ డి పి పనులు శంకుస్థాపన చేసే సమయంలో హంగు ఆర్భాటాలతో ఉకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన మంత్రులు కేటీఅర్,మల్లారెడ్డిలు ప్రారంభించి రెండేండ్లు గడిచిన ఎందుకు పూర్తి చెయ్యలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యపై బీఅర్ఎస్ మంత్రులకు, ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. మళ్ళీ వరదలు వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాడుతారని జరిగే నష్టాలకు ఎవరూ బాధ్యత వహిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో జంట కార్పొరేషన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కరదర్శి సరిత వెంకటేష్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా %ం.ఎ% అధ్యక్షులు పత్తి కుమార్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బి బ్లాక్ అధ్యక్షులు పోచయ్య,వేముల మహేష్ గౌడ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ,మేడ్చల్ నియోజకవర్గ ఏ బి బ్లాక్ %ా.జ% సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్,కుర్రి మహేష్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రి నాయక్,పోచారం మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాధవి రాజు,ఘట్కేసర్ మండల్,నాగారం మున్సిపాలిటీ,కీసర మండల్,జవహర్ నగర్ కార్పొరేషన్,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ,మూడు చింతలపల్లి మండల్ ,పోచారం మున్సిపాలిటీ,శామీర్ పేట్ మండల్,తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

హైదరాబాద్ : అట్లాంటాలో జరిగే సదస్సుకు హాజరు కావలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు, మంత్రి కమలాకర్,ఎంపీ రవిచంద్రలను ఆహ్వానించిన అమెరికన్ ప్రోగ్రెసివ్ (ఆప్టా)తెలుగు అసోసియేషన్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 3వరకు తాము జరిపే 15వ సదస్సుకు ముఖ్యఅతిథులుగా హాజరు కావలసిందిగా కోరుతూ మంత్రి,ఎంపీలను ఆహ్వానించిన ఆప్టా మాజీ అధ్యక్షులు గోపాలా అట్లాంటాలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 3వరకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్టా)15వ సదస్సు జరుగనుంది. ఈ సదస్సు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా కోరుతూ ఆప్టా అధ్యక్షులు కొట్టే ఉదయభాస్కర్ తరఫున మాజీ అధ్యక్షులు గుడపాటి గోపాలా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు, మంత్రి గంగుల కమలాకర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలను ఆహ్వానించారు. శనివారం ఉదయం ఆయన ప్రముఖ వ్యాపారవేత్త మరికల్ పోత సుధీర్ కుమార్,డాక్టర్ సెట్లం రంగయ్యలతో కలిసి మంత్రి,ఎంపీల నివాసాలకు వెళ్లి అమెరికాకు ఆహ్వానించారు. అట్లాంటాలోని గ్యాస్ సౌత్ కన్వెన్షన్ సెంటరులో జరిగే ఈ సదస్సుకు అమెరికాలో స్థిరపడిన వేలాది తెలుగు కుటుంబాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారని గోపాలా తెలిపారు.




## అన్ని రాజకీయ పార్టీలు బీసి డిక్లరేషన్ ప్రకటించాలి

### బీసి ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరామ్



బోడుప్పల్, జూన్ 24 (వాయిస్ టుడే): రాష్టంలో ని అన్ని రాజకీయ పార్టీలు బిసి డిక్లరేషన్ ప్రకటించాలని బిసిల దామాషా ప్రకారం జిల్లాలను యునిట్లుగా చేసుకుని సీట్లు ఇవ్వాలని బీసి ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం కురుమ డిమాండ్ చేశారు. బిఎస్పి పార్టీ డెబై సీట్లు బిసిలకు కేటాయిస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నమని, బిసి ముఖ్యమంత్రి పదవి కూడా బిసిలకే కట్టబెట్టాలని కోరారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు యాభై శాతం టికెట్లు కేటాయించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి డెబై ఐదు సంవత్సరాలు గడిచిన రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం పదిహేను శాతం దాటలేదన్నారు. రాష్ట్రంలో నూట పంతొమ్మిది అసెంబ్లీ సీట్లకు బీసీలు కేవలం ఇరవై ఒకటి మంది మాత్రమే ఉన్నారని, మెజారిటీ జిల్లాల్లో ఒక బీసీ ఎమ్మెల్యే లేడన్నారురాష్ట్రంలోని ముప్పాయి మూడు జిల్లాల్లో పద్దఎనిమిది జిల్లాల నుంచి ఒక్క బీసీ శాసనసభ్యులు లేడని అన్నారు. ఇంత అన్యాయం జరుగుతున్నా బీసీలను పట్టించుకునే దిక్కులేదన్నారు. బీసీ జాబితాలో నూట ముపై కులాలుంటే నూట పాద హేను కులాలు ఇంతవరకు అసెంబ్లీ గేట్ దాటకపోవడం అన్ని రాజకీయ పార్టీలకు సిగ్గు చేటని అన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప బీసీలకు అన్ని రంగాలలో ప్రజాస్వామిక వాటా ఇవ్వడంలేదన్నారు.

## పెయింటింగ్ పనిచేస్తుండగా హై టెన్షన్ లైన్‌తో షార్ట్ సర్క్యూట్ వలన తీవ్ర గాయాలు

జూబ్లీహిల్స్ జూన్ 24 (వాయిస్ టుడే) హైదరాబాద్ : బోరబండ పోలీస్ స్టేషన్ పరిధి శ్రీరామ్ నగర్ లో శనివారం మధ్యాహ్నం హైటెన్షన్ వైర్ల తో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పెయింటర్ గా పనిచేస్తున్న ఇక్బాల్ అనే యువకుడు హై టెన్షన్ షార్ట్ సర్క్యూట్ వలన తీవ్ర గాయాల పాలయ్యారు .చుట్టుపక్కల ఉన్న నివాసాలలోని కరెంటు మీటర్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. హై టెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు చేపట్టి అజాగ్రత్తతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. గతంలో కూడా ఇదే బస్తీలో హై టెన్షన్ వైర్లతో ముగ్గురు మృతి చెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి మధురానగర్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, శ్రీనివాస్ ఎలక్ట్రికల్ సిబ్బంది సందర్శించి సహాయక చర్యలు చేపట్టారు



## రాష్టంలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు అందుకుంటోంది

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జూన్ 24(వాయిస్ టుడే): కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్ లో రూ.2 కోట్ల 46 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవల రవీందర్ రెడ్డి తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ఇంద్రానగర్ లోని 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయగా పలు సిసి రోడ్డు పనులు పనురుద్ధరణకు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో భవిష్యత్తులో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భ నీటి పైపు లైన్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుచుకుంటూ వస్తున్నామని, ఎక్కడైతే రోడ్లు మరమ్మత్తు పనులు జరిగాయో తిరిగి పునరుద్ధరణ పనులు కూడా త్వరగా చేపడుతున్నామని వారు గుర్తు చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని వర్గాల ప్రజలకు హైదరాబాద్ మహానగరం నివాసయోగ్యంగా సకల సౌకర్యాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దుతు న్నారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి ప్రతినిత్యం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. నేడు బస్తీ నుంచి కార్పొరేట్ వ్యక్తులకు దిక్సూచిగా మన భాగ్యనగరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే మహిళా సాధికారత

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ
### రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలకు పేర్లు నమోదు



బర్కత్ పుర:- జూన్ 24బీ (వాయిస్ టూ డే) ఆర్థికాభివృద్ధికి, రాజకీయ స్థిరత్వానికి మరియు సామాజిక పరివర్తనకు మహిళలకు సాధికారత సాధించడం కీలకం అని, అది మహిళలకు విద్య ద్వారానే సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులను పొందడానికి విద్య ఒక ప్రత్యేక సాధనం అని, విద్యావంతులైన మహిళలు సమాజ మార్పుకు ప్రతినిధులని ఆమె తెలిపారు. మహిళా సాధికారతతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, లింగ సమానత్వం లభిస్తుందని, చట్టపరమైన హక్కులను పొందుతారని, స్వీయ-విలువ భావం పెరగడంతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెంది, సమాజంలో ఇతరులపై ఆధారపడకుండా చేస్తుందని ఆమె చెప్పారు.

హైదరాబాద్ బర్కత్‌పుర శ్యామల దేవి బాలికల జూనియర్ కళాశాల వద్ద శనివారం రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలకు సంబంధించిన పేర్లు నమోదు కార్యక్రమాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ ప్రారంభించారు. వందలాదిమంది విద్యార్థినిలు ఈ పోటీలలో పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా డా. కోట నీలిమ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి, సాధికారత కోసం పాటుపడిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆదర్శం నుంచి యువ భారతీయులు ప్రేరణ పొందడానికి ఈ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిధులు, నియమకాల కోసం ఉద్యమం చేసి, ఎంతో మంది యువత ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ యువతకు నేడు ఉపాధి లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అలాగే నిరుద్యోగులకు రూ. 4 వేలు నెలకు నిరుద్యోగభృతిని అందజేస్తామని అన్నారు. ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ వర్గాల విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ అమలు చేస్తామని తెలిపారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీ పరీక్ష జూలై 2, 2023న నిర్వహిస్తున్నామని, నమోదు చేసుకున్న విద్యార్థినీ-విద్యార్థులు ఈ ఆన్లైన్ పోటీ పరీక్షలో పాల్గొని లక్షల రూపాయల విలువైన ఈ-స్కూటర్, లాప్ టాప్, స్మార్ట్ ఫోన్, టాబ్లెట్స్ తోపాటు కన్సోలేషన్ బహుమతులను కూడా గెలుచుకోవచ్చునని, మొబైల్ నెంబర్ 7661 899 899 మిస్డ్ కాల్ ఇచ్చి రిఫెరల్ కోడ్ 15011 ఉపయోగించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని డా. కోట నీలిమ విజ్ఞప్తి చేసారు.ం




## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లిబీజూన్ 24(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో చాలా రోజులుగా వాటర్ లోప్రెషర్ సమస్య పరిష్కారానికి త్వరలో పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి శనివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలోని మిగితా గల్లీలలో ఉన్న స్థానికుల ద్వారా ఇంకా ఎక్కడైనా వాటర్ ప్రెషర్ సమస్య ఉందేమోనని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్కరవీందర్, లావణ్య, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2 వరకూ 36 రైళ్ల రద్దు..




సికింద్రాబాద్ : దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2 వరకూ ఏకంగా 36 రైళ్లను రద్దు చేసింది. అలాగే పలు ఎంఎంటీఎస్ రైళ్లను సైతం రద్దు చేసింది. హైదరాబాద్ – సికింద్రాబాద్ మార్గంలో ట్రాక్ మరమ్మతు పనుల కోసం ఈ రైళ్ల రద్దును దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

## కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడి బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వండి

### – బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు విజయశాంతి



కూకట్‌పల్లి, జూన్ 24(వాయిస్ టుడే) ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ డివిజన్ ఇ డబ్ల్యూ ఎస్, భరత్ నగర్ కాలనీలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు విజయ శాంతికి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నియోజికవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయ శాంతి మీడియా తో మాట్లాడుతూ. గత దశాబ్ద కాలం నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అధికారాన్ని అనుభవిస్తూ రాష్ట్ర ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన నడుస్తుందనీ, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి ఈ నయ నిజాం పాలనను ప్రారద్రోలాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానున్న ది బీజేపీ పార్టీయేనని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అత్యధిక మెజారిటీతో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలాన్నారు. స్థానిక కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ కేసీఆర్ ఆర్భాటం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న విధంగా పాలన నడుస్తుందనీ, రాష్ట్రంలో జరుగుతున్నవి దశాబ్ది ఉత్సవాలు కాదని, దొర ఏ వ్యవస్థ నుంచి ఎన్ని విధాలుగా దోచుకున్నారో తెలుపుటకు చేసినవే ఈ ఉత్సవాలన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే అత్యంత అవినీతిపరుడన్నారు, ఏది ఏమైనాప్పటికీ రానున్న ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజెపి జెండా ఎగరవేయడం తధ్యమన్నారు. అనంతరం కాలనీ వీధుల గుండా తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ 9 సంవత్సరాల అవినీతి రహిత పాలన పై వివరించి, నిరుపేదలకు నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను పుస్తక రూపంలో ప్రజలకూ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యరావు, వడ్డేపల్లి రాజు, వడ్డేపల్లి చరణ్, డివిజన్ అధ్యక్షులు మనోహర్, డివిజన్ మహిళా అధ్యక్షులు మంగమ్మ , విజయ భవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము శైలేష్, మల్లేష్ గౌడ్, సాయి, అభిలాష్, జానకి, రాజేశ్వరి, కూకట్ పల్లి నియోజకవర్గ అన్ని డివిజన్లో అధ్యక్షులు ముఖ్యమైన కార్యకర్తలు, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నార్సింగిలో డ్రగ్స్ తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన విద్యార్థి

రంగారెడ్డి : నార్సింగిలో డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి. సన్ సిటీ వద్ద ఓ విద్యార్థి డ్రగ్స్ తీసుకుంటుండగా నార్సింగి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద 5 గ్రాముల MDMA డ్రగ్స్, 14 ఇన్సులిన్ సిరెంజస్, ఓ వెయింగ్ మిషన్ తో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. డ్రగ్స్‌తో పట్టుబడిన విద్యార్థి సాకేత్.. ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా జిల్లా లోని గన్నవరం నివాసి. బెంగుళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు సమాచారం. డ్రగ్స్‌ను రాజేంద్రనగర్ ప్రాంతంలో విక్రయించడానికి వచ్చి పోలీసులకు సాకేత్ పట్టుబడ్డాడు. NDPS యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్ ఎవరికి విక్రయించడానికి వచ్చాడు? బెంగుళూరు లో సాకేత్‌కు డ్రగ్స్ ఎవరు ఇచ్చారు అనే కోణంలో నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 25 జూన్ 2023

# మహిళలకు ధమ్కీ ఇచ్చే స్థాయికి ఎదిగారా?

**బిఆర్ఎస్ నేతలపై ఫైర్ అయిన పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితా రావు.. మహిళా సాధికారత కోసం కృషి చేయాలి: సత్య ప్రసన్న రెడ్డి**

కరీంనగర్, జూన్ 23( వాయిస్ టుడే): కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సునీతా రావు మాట్లాడుతూ, జిల్లాలో మహిళా శక్తిని బలోపేతం చేస్తూ, మహిళా సమస్యల పట్ల పోరాడుతున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ మహిళా శక్తిని మేల్కొ లిపే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూలై 2న నిర్వహించనున్న రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ లో జిల్లాకు చెందిన 16 నుండి 35 సంవత్సరాల లోపు యువ మహిళలు భాగస్వాములు కావాలని కోరినారు. బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, బిజెపి నేత లైంగిక వేధింపుల కారణంగా ఢిల్లీలో మహిళా క్రీడాకారులు నిరసన దీక్ష చేపడుతుండగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు రాని మహిళా సంఘాల




సభ్యులకు బిఆర్ఎస్ నేతలు ధమ్కీ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధంగా మన రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళకు 40 శాతం టికెట్లు కేటాయించే విధంగా తెలంగాణ ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ, అగ్ర నేత ప్రియాంక గాంధీ సమక్షంలో మహిళా డిక్లరేషన్ లో ప్రకటించడం జరుగుతుందని, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీ చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ వేదికగా ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 18 సంవత్సరాల నుండి మహిళలకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశం అనంతరం పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సునీతా రావును డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన బ్లాక్, మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బొంగురాల రాజేష్ పటేల్‌ని సన్మానించిన ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘము

జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 24) వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు యువత ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన బొంగురాల రాజేష్ పటేల్ ని ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్నూరు కాపు సంఘం నాయకులు సంగి రాజశేఖర్ , వ్యవస్థాపక అధ్యక్షులు బండి మురళి , గౌరవ అధ్యక్షులు సంగి నర్సయ్య సార్, చల్ల గంగన్న, కాశెట్టి రాంబాబు, ఆకుల శ్రీనివాస్,బండారి లక్ష్మణ్,బండారి సత్యానారయ సోమిశెట్టి శేఖర్ బొంగురాల సత్తన్న కౌన్సిలర్ల లు బండారి అశోక్, అయ్యోరి వేణు కో ఆప్షన్ సభ్యులు అప్పాల వసంత్ మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.



## మత్స్య సంఘం జిల్లా అధ్యక్షునిగా కోళ్ల వెంకటేష్ ఎన్నిక

మక్తల్ జూన్ 24 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మత్స శాఖా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కోళ్ల వెంకటేష్ ముదిరాజు గారిని మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాలమూరు యాదగిరి ముదిరాజ్. మల్లెపల్లి రవి ముదిరాజ్ పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

**జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన**



మక్తల్ జూన్ 24 (వాయిస్ టుడే) ఎం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి విధి నిర్వహణలో ఉన్న ఒక జర్నలిస్టును తీవ్ర పదజాలంతో దూషించి దాడి చేయడంతో నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని తమ వార్తల ద్వారా ప్రజలకు అందిస్తూ నిరంతరం సేవ చేసే జర్నలిస్టు పై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేయడం సమాజానికి సిగ్గుచేటని వెంటనే పాడి కౌశిక్ రెడ్డిని బర్తరఫ్ చేసి ఆయన పై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మక్తల్ ఎస్సై-2 విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు. ఏ బీ వీ పీ ఇతర సంఘాల నేతలు, జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.

## యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా శేర్ల, అనిల్ కుమార్



వరంగల్(వాయిస్ టుడే): వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రంగశాయిపేటకు చెందిన శేర్ల.అనిల్ కుమార్ నియమితులైనారు. గత 25 సంవత్సరాలుగా రంగశాయి పేట లో అనిల్ కుమార్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పాఠశాలను స్థాపించి నడుపుచున్నారు, మరియు న్యాయవాది గా పనిచేస్తున్నారు. వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా బైరబోయిన. కైలాస్ యాదవ్ మరియు జనరల్ సెక్రెటరీగా Ch. సోమరాజు నియమితులైనారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా జూడో ఫెడరేషన్ ట్రెజరర్ బైరబోయిన. కైలాష్ యాదవ్ మరియు వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ Ch. సోంరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఈ యొక్క ఆధునిక యుగంలో చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు కూడా యోగా అనేది అవసరం అని అన్నారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఏదో ఒక సమయంలో యోగా చేయడం వలన విద్యార్థి దశలో మానసిక పరికృషి అభివృద్ధి చెందుతుందన్నారు మన జీవితంలో యోగా అనేది ఒక దివ్య ఔషధం అని అన్నారు. యోగ వల్ల మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఇప్పటినుండి వరంగల్ నగరంలో ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహించేలా కృషి చేస్తానని తెలిపారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరము జూన్ 21న చేసేందుకు ప్రతిపాదన చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడానికి కారణం ఏమంటే జూన్ 21న ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రతి రోజు ఏదో ఒక సమయంలో యోగ చేయడం వలన విద్యార్థి దశలో మానసిక పరిపుష్టి అభివృద్ధి చెందుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుంది. శ్వాసక్రియలో ఇబ్బందులు లేకుండా ఉంటుంది. అలాగే శరీరంలో వీటిలో పాటు కొన్ని హార్మోన్స్ విడుదలవుతాయి. ఈ కారణంగా శరీరం రిలాక్స్ అవుతుంది. చక్కని విశ్రాంతి పొందుతారు. వృద్ధాప్య ఛాయలు దూరమవుతాయి. యోగ వల్ల నిద్రలేమి సమస్యలు దూరం అవుతాయి, కంటి సమస్యలు మిగతా ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి,కొవ్వు నిల్వలు సమతుల్యంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకున్న వారికి యోగ అద్భుత ఔషధమని చెప్పొచ్చు. బీ.పీ,షుగర్ వ్యాధి ఉన్న వారికి కూడా అదుపులో ఉండేందుకు యోగ ఉపయోగపడుతుందని అనిల్ కుమార్ పేర్కొన్నారు. అనిల్ గత 20 సంవత్సరాల నుండి యోగ మరియు స్విమ్మింగ్ ను ప్రతినిత్యం ఉదయం ప్రాక్టీస్ చేయడం జరుగుతుంది. అనిల్ కుమార్ నియామకానికి ముందుడాక్టర్ ఒడిదల. విశ్వనాథ్ రావు వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేయడం జరిగింది.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ**

కరీంనగర్, జూన్ 23( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పుస్తకాలు దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా వ్యాపారం చేస్తున్నాం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ఎబివిపి ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం గడిచిన కూడా ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను నిర్వీర్యం చేస్తూ ఈ ముఖ్యమంత్రి గతంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ ప్రకటనలు మరియు హామీలు అమలు చేయకుండా ఈ రాష్ట్రంలో 15వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా మౌలిక వసతులు ఉపాధ్యాయులు లేక విద్యార్థికి నష్టం జరుగుతుంది మరియు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ వెంటనే అందజేయాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డి ఎస్సి మరియు మండల విద్యాధికారి రిక్రూట్మెంట్ విడుదల చేసి వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి, గుర్తింపు లేకున్నా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అధిక ఫీజులు బస్సులు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోవాలి రాష్ట్రంలో మూసివేసిన 8624 ప్రభుత్వ పాఠశాలలను పున ప్రారంభించి ప్రభుత్వ విద్యను ప్రతిష్టపరచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్, నగర కార్యదర్శులు విష్ణు, రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణు నందు నగర జోనల్ ఇన్చార్జిలు నితీష్, శ్రీ వర్ధన్, సాయి ప్రసాద్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అజిత్ కార్యకర్తలు సాయి, అబ్దుల్, ప్రదీప్, సిద్ధార్థ, సాయి, అరుణ్ కుమార్, వినయ్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్ల పంపిణీ



కరీంనగర్, జూన్ 23( వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ 33వ డివిజన్ భగత్ నగర్ లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సానిటేషన్ కిట్లను ( సోప్స్, షూస్, మాస్క్ లు, గౌజ్ లు కొబ్బరి నూనె, ఇతర వస్తువులను) నగర మేయర్ వై.సునీల్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు రోజు వారి దినచర్యలో నగరం పరిశుభ్రతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని కావున వారికి ఆరోగ్య సమస్యలు రాకుండా శానిటేషన్ కిట్లు దోహద పడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ రావు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్,సానిటరీ సూపర్వైజర్ రాజ్ మనోహర్, మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అందుకున్న మధు మహేష్



వేములవాడ, జూన్ 24 (వాయిస్ టుడే) శనివారం రోజున సాయి శివాని వొకేషనల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు అందుకున్నారు. ఇట్టి అవార్డు డాక్టర్. ఎల్.ఎన్.పద్మజ దేవి, ముల్కేడి బన్సీలాల్ చేతులమీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.



# నిరుపేదలకు పనికిరాని గృహలక్ష్మి పథకం

**దొంగ దొంగ అంటే భుజాలు పునుకుంటున్న బండి సంజయ్**

**గంగుల కమలాకర్ పాలన, పైన పటారం, లోన లొటారం**

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,జూన్ ,24( వాయిస్ టుడే): బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ప్రజలను మోసం చేయడానికి గృహలక్ష్మి పథకం తీసుకువచ్చిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 లో ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ కట్టియ్యక పోగా మళ్లీ 2018 లో మరొక సారి మోసం చేసి తరువాత అయిదు లక్షలు ఇస్తామని చెప్పి ఆహామీ కూడా నెరవేర్చకుండా ఇప్పుడు మళ్లీ ఎన్నికలు దగ్గరికొస్తున్నాయని గృహలక్ష్మి పథకం పేరుతో మళ్లీ మోసానికి తెర లేపారని నరేందర్ రెడ్డి అన్నారు. స్థలం ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని అది కూడా మూడు విడతలు ఇస్తామని నిబంధనలు పెట్టారని,నగరంలో స్థలం ఉన్న వారు ఎందరుంటారనీ స్థలం కొనుక్కోవాలి అంటే లక్షలు వెచ్చించే స్థోమత ఎందరికి ఉంటుందనీ నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఇది నిరుపేదలకు పనికొచ్చే పథకం కాదన్నారు. కెటీఆర్ కేంద్ర మంత్రులను కలిస్తే బండి సంజయ్ కుమార్ రాజకీయ కోణంలో చూడద్దు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కవితను అరెస్టు చేయనప్పుడే ప్రజలు బిఆర్ఎస్,బిజెపి ఒక్కటనే నిర్ణయానికి వచ్చారని ఎన్ని సంజాయిషీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిజెపికి ఓటు వేస్తే ఓటు మురిగిపోయినట్టే అని ప్రజలు భావిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎనిమిది వేల మంది విద్యుత్ వినియోగదారులకు సెక్యూరిటీ డిపాజిట్ పేరుమీద విద్యుత్ శాఖ నోటీసులు పంపిందని వినియోగ దారుల పై భారం మోపడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే రద్దు చేసుకోవాలని లేకపోతే ఆందోళనలు చేపడతాం అని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. దశాబ్ది ఉత్సవాలు అధికారులచే బలవంతంగా జరిపించారని ఏశాఖ అధికారులు,సిబ్బంది సంతోషంగా లేరని,జీతాలు పెన్షన్లు ఎప్పుడు పడతాయో అని ఎదురు చూసే పరిస్థితికి ప్రభుత్వాన్ని దిగజార్చిన ఘనత కెసిఆర్ దే అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కెటీఆర్ కరీంనగర్ పర్యటనలో అంతర్గత రోడ్లు బాగున్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ నగరం పైన పతారం లోన లొటారం అన్న విషయం పాపం కెటీఆర్ కు తెలువదేమో అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,బాలబద్రి శంకర్,జీడీ రమేష్,షబానా మహమ్మద్,ఎండి చాంద్,పోరండ్ల రమేష్,ముక్క భాస్కర్,ఊరడి లత,ముల్కల కవిత,ఎగ్గడి శారద, ఎజ్రా దేవ్, భారీ,మామిడి సత్యనారాయణ రెడ్డి,కీర్తి కుమార్,శారద,మెతుకు కాంతయ్య, కాంపెల్లి కీర్తి కుమార్,కుంబాల రాజ్ కుమార్,ఎండి నదీమ్, హనీఫ్, అజ్మత్, కమల్, యోనా పాల్గొన్నారు.

## ఏ.ఐ.ఎస్.బి 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ**



సైదాపూర్ (వాయిస్ టుడే):అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 73 వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రములోని సోమారం మోడల్ స్కూల్ ఆవరణలో సైదాపూర్ మండల ఏ ఐ యస్ బి నాయకులు బోళ్ల నవనీత్ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఎ.ఐ.యస్.బి రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ హాజరయి మాట్లాడుతూఏ ఐ యస్ బి 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానం తో సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణం కై ఉద్యమిస్తు విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుంది అని మొలుగూరి హరికృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ.ఐ.ఎస్.బి శ్రేణులు జూన్ 25 న 73 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలకు నిలయంగా మారాయన్నారు ప్రభూత్వ విద్యాసంస్థలను కాపాడుకునే భాధ్యత పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభూత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే %ూ×ూదీ% విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతామణి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో %ూ×ూదీ% నాయకులు కనకం అజయ్,శ్రీమాన్, సుమన్, మనీష్, అరవింద్, సాయి, అఖిల్, శ్రీకాంత్,శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాంలను అందజేసిన డాక్టర్ పి.వి.రమణ

## సేవ కార్యక్రమాల్లో నలందా విశ్వవిద్యాలయం ముందంజ పలువురు ప్రముఖుల ప్రశంసలు, అభినందనలు



మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే): మెదక్ జిల్లా నలంద జూనియర్ కళాశాల అధినేత డాక్టర్ పి.వి.రమణ వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థినులకు కాలేజ్ యూనిఫాం లను అందజేశారు.

ప్రజా ప్రతినిధులు ప్రముఖులు మాట్లాడుతూ తూప్రాన్ కే తలమానికంగా నిలిచిన నలంద విద్యా సంస్థలు గ్రామీణ ప్రాంత మట్టిలోని మాణిక్యాలకు నలంద తోనే గుర్తింపు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడంలో నలంద ఎనలేని కృషి చేస్తారన్నరు. నలందా విద్యాసంస్థల అధినేత డాక్టర్ పి.వి రమణ మాట్లాడుతూ రాజీలేని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు. విద్యార్థులకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో తూప్రాన్ పట్టణంలోకి మార్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా నలంద విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి.వి.రమణ మాట్లాడుతూ నలంద రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ, ఇది విద్యా సంబంధమైన నైపుణ్యం మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిబద్ధతకు ప్రసిద్ధి చెందిందని వివరించారు. నలంద కళాశాల అనేది విద్యార్థులకు ఉన్నత-నాణ్యత గల విద్య మరియు శిక్షణా కార్యక్రమాలను అందించడం, వారి నైపుణ్యాలు మరియు వివిధ విభాగాలలో జ్ఞానాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే ఒక విద్యా సంస్థ నలంద మాత్రమే అని నొక్కి వాక్కాణించారు. నలంద కాలేజీ ఇంటర్ డిగ్రీ, పిజి కాలేజీల అడ్మిషన్ 2023 నోటిఫికేషన్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసినందున నలంద కళాశాల లో అడ్మిషన్లు పొందాలని సూచించారు. నాణ్యమైన విద్య విషయానికి వస్తే, నలంద కళాశాల విజయం కోసం యువ మనస్సులను తీర్చిదిద్దడంలో అగ్రగామిగా ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, అంకితమైన అధ్యాపకులు మరియు అకడమిక్ ఎక్సలెన్స్‌కు నిబద్ధతతో, నలంద కార్పొరేట్ కళాశాల వారి సామర్థ్యాన్ని 2023 బాలికలు, అబ్బాయిల కోసం నలంద కార్పొరేట్ కళాశాల అసాధారణమైన విద్య మరియు సమగ్ర విద్యా కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందన్నారు. ఇంటర్ అడ్మిషన్ 2023 ప్రకటనతో, కళాశాల ఔత్సాహిక విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి అద్భుతమైన అవకాశాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కళాశాల తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థ, ఇది విద్యా సంబంధమైన నైపుణ్యం మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. యువ మనస్సులను పెంపొందించడం మరియు విజయవంతమైన భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయాలనే దృక్పథంతో స్థాపించబడిన ఈ కళాశాల అత్యుత్తమ పనితీరు కనబరిచిన విద్యార్థులను ఉత్పత్తి చేయడంలో బలమైన ఖ్యాతిని కలిగి ఉంది. నలంద విద్యా సంస్థలు అంటే ఏమిటి అనేదానికి ఒక నిదర్శనం నలంద విశ్వవిద్యాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ పి.వి.రమణ వివరించారు. నలంద కళాశాల అనేది విద్యార్థులకు ఉన్నత-నాణ్యత గల విద్య మరియు శిక్షణా కార్యక్రమాలను అందించడం, వారి నైపుణ్యాలు మరియు వివిధ విభాగాలలో జ్ఞానాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే ఒక విద్యా సంస్థ. ఈ కళాశాల విద్యార్థులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేస్తాయని మరియు విజయవంతమైన కెరీర్‌లకు వారిని సిద్ధం చేస్తాయన్నారు. ఈ చౌరవ లక్ష్యం. ఎలాంటి అవరోధాలు లేకుండా ఇందుకోసం కళాశాలల్లో ప్రవేశానికి అర్హులైన, ఆసక్తిగల విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తోందని తెలిపారు.

ఆసక్తిగల విద్యార్థులు 2023-2024 విద్యా సంవత్సరానికి నలంద కాలేజీల్లో చేరాలని పిలుపునిచ్చారు. నలంద కళాశాలలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలు. ఇంటర్ అడ్మిషన్ 2023 ద్వారా నలంద కాలేజీలో చేరడం ద్వారా, విద్యార్థులు అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కొన్ని ముఖ్య ప్రయోజనాల్లో ఇవి ఉన్నాయి. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నుండి అధిక-నాణ్యత విద్యకు ప్రాప్యత. అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు ఆధునిక అభ్యాస వనరులు. విజ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిన చక్కటి నిర్మాణాత్మక విద్యా కార్యక్రమాలు వివిధ పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధికి అవకాశాలు. మెరుగైన కెరీర్ అవకాశాల కోసం ప్లేస్‌మెంట్ సహాయం మరియు విజయవంతమైన పూర్వ విద్యార్థులు మరియు పరిశ్రమలతో నెట్‌వర్కింగ్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంగా నలంద విద్యా సంస్థలు పనిచేస్తున్నామని డాక్టర్ పివి రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పట్లోరి రవీందర్, అధ్యాపక బ్రుందం ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తాళ్లపాక ముత్తయ్య మృతి బాధాకరం

మునగాల జూన్24 (వాయిస్ టుడే): బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపాక ముత్తయ్య మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో తాళ్లపాక ముత్తయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించిన కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జయరాములు మృతి పార్టీకి తీరని లోటు జూలకంటి



హుజూర్ నగర్, జూన్ 24 (వాయిస్ టుడే): మండలంలోని లింగగిరికి చెందిన ఎల్లంచెట్టి జయరాములు మృతి పార్టీకి లోటని, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాములు కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాములు జీవించి ఉన్నంత కాలంలో ఎంతో ఆదర్శవంతంగా బ్రతికాడని, ఆయన బాటలో పెద్ద కుమారుడు వీరస్వామి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, చిన్న కుమారుడు మంగులు తోడుగా ఉంటున్నారన్నారు. రాము లాంటివారు పేదల పక్షాన పని చేసే వారికి ఎంతో ఆదర్శ అన్నారు. రాములు కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి హుస్సేన్, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నిజాముద్దీన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను, టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకట్రెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటనారాయణ, పురుషోత్తం, సోమయ్య, అబ్దుల్ నబీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పింక్ వాట్సాప్ పేరుతో సైబర్ మోసాలు ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి

## టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయండి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





రాజన్న సిరిసిల్ల, జూన్ 24 (వాయిస్ టుడే): సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట్ బాక్సులు, లోన్ యాప్, పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజుల వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి వాట్సప్ కి పార్ట్ టైం జాబ్స్ అని మెసేజ్ వచ్చింది. సైబర్ నేరస్థుడు బాధితునితో వాట్సప్ లో చాట్ చేస్తూ ఒక వెబ్సైట్ బ్లూ లింక్ షేర్ చేశాడు. దాని ద్వారా అమౌంట్ ఇన్వెస్ట్మెంట్ చేస్తే టాస్కులు కంప్లీట్ చేయాలి అని చెప్పగా మొదట చిన్న టాస్కులకి బాధితునికి అమౌంట్ వచ్చింది. తర్వాత టాస్కులు పెంచుకోవడం వల్ల బాధితునికి ఎటువంటి అమౌంట్ రాలేదు. బాధితుడు అది సైబర్ ప్రాడని గమనించాడు. ద్వారా బాధితుడు 20,710/- నష్టపోయాడు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి బజాజ్ ఎగ్జిక్యూటివ్ లోన్ సంస్థ అని ఫోన్ వచ్చింది, మీకు లోన్ శాంక్షన్ అవుతుంది లోన్ అప్రూవల్ కోసం అని పళ్ళు దఫాలుగా బాధితుల నుంచి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. తద్వారా బాధితుడు 47,905/- నష్టపోయాడు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి బజాజ్ ఎగ్జిక్యూటివ్ లోన్ సంస్థ అని ఫోన్ వచ్చింది. మీకు లోన్ శాంక్షన్ అవుతుంది లోన్ అప్రూవల్ కోసం అని బాధితుని నుంచి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. తద్వారా బాధితుడు 5,712/- నష్టపోయాడు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఓఎల్ఎక్స్ యాప్ లో సెకండ్ హ్యాండ్ పల్సర్ 150 బైక్ అన్నం నెంబర్ కి కాంటాక్ట్ అయ్యాడు. అతని దగ్గర నుండి 30 వేలకు పల్సర్ బైక్ ఖరీదు చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బైక్ ట్రాన్స్పోర్టేషన్ ఫీజు, ప్యాకింగ్ ఫీజు అని అపరిచిత వ్యక్తికి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేశాడు. తద్వారా 51,400/- నష్టపోయాడు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి అన్నం నెంబర్ నుంచి వాట్సప్ కి పార్ట్ టైం జాబ్స్ అని మెసేజ్ వచ్చింది. సైబర్ నేరస్థుడు బాధితునితో వాట్సప్ లో చాట్ చేస్తూ ఒక వెబ్సైట్ బ్లూ లింక్ షేర్ చేశాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా అమౌంట్ ఇన్వెస్ట్మెంట్ చేస్తేటాస్కులు కంప్లీట్ చేయాలి. మొదట చిన్న టాస్కులకి బాధితునికి అమౌంట్ వచ్చింది. తర్వాత టాస్కులు పెంచుకోవడం వల్ల బాధితునికి ఎటువంటి అమౌంట్ రాలేదు. బాధితుడు అది సైబర్ ప్రాడని గమనించాడు. ద్వారా బాధితుడు 7,00,000/- నష్టపోయాడు.

మీకు లాటరి వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి.

లాటరి పేరుతో సైబర్ మోసాలు, అప్రమత్తంగా ఉండండి. మీకు ఇలాంటి మెసేజెస్ వస్తే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి. వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.

తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చెయ్యండి. మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి. మీ ఎస్బిఐ బ్లాక్ అయిందని పాన్ కార్డు అప్డేట్ చెయ్యమని వచ్చే మెసేజులు నమ్మకండి, ఇందులో ఉన్న లింక్స్ పై క్లిక్ చెయ్యకండి, సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు. మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు



## తెలంగాణ పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర స్థాయి సమావేశం

### నియోజకవర్గ కన్వీనర్‌ల నియామకం

కొండాపూర్: హఫీజ్ పేట్‌లో ఈ రోజు తెలంగాణ మున్నూరుకాపు యూత్ ఫోర్స్ కన్వీనర్ ఎర్రం తేజ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వాయిస్ టుడే ఎం.డి కొత్త లక్ష్మణ్ పటేల్, పేరుక రమేష్ పటేల్ పాల్గొని అన్ని జిల్లాల కన్వీనర్‌లను ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పాటు చేయడం ఎంతో శుభపరినామమని ఈ రోజు అన్ని జిల్లాల నియోజకవర్గాల కన్వీనర్ లను ప్రకటించడం తో పాటు పటేల్ ఫోర్స్ సంఘాన్ని ప్రతీ మండలంలలో ప్రతీ గ్రామానికి తీసుకుపోవాలని యువతని విద్యావకాశాలలో ఉన్నత చదువులపై మరియూ ఉద్యోగ రంగాలలో మంచి అవకాశాలపై సధస్సులు నిర్వహించాలని యువత అందరికి ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. నియోజకవర్గ కన్వీనర్ లు మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పచెప్పినందుకు రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదములు తెలిపారు. ప్రతి గ్రామానికి యూత్ ఫోర్స్ ను తీసుకువెళతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంగం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పెరక రమేష్ పటేల్, వాయిస్ టుడే కో ఆర్డినేటర్ దాదే వెంకట్, వాసాల బాలరాజు, పూల తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ కిసాన్ సంఘ్ సూర్యాపేట జిల్లా సమావేశం

మునగాల. (వాయిస్ టుడే) ప్రతినిధి : మునగాల మండల కేంద్రంలో రైతు వేదిక లో భారతీయ కిసాన్ సంఘ్ సూర్యాపేట జిల్లా సమావేశం నిర్వహించబడినది, ఈ సమావేశము జిల్లా అధ్యక్షులు బండి సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లాలోని వివిధ రైతు సమస్యలను విద్యుత్తు రెవిన్యూ ముఖ్యంగా ధరణి వల్ల ఏర్పడిన సమస్యలను అధిగమించుటకు తగిన పరిష్కార మార్గాలను మాట్లాడుకోవడం జిల్లా అధికారులతో సత్సంబంధాలు కలిగి ప్రతి నెల మూడవ సోమవారం సమావేశం నిర్వహించుకుని కలెక్టర్ ని ఆయా అధికారులను కలిసి సమస్యల పరిష్కారం చేసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగినది. కిసాన్ సంగ్ బనోపేతం జరుగుటకు జనవరి మాసంలో జరిగే సభ్యత్వ అభియాన్ లో 20వేల మంది రైతులను సభ్యులుగా చేర్చుకోవాలని దానికి జిల్లా బాధ్యులు మండల భారీగా 100గ్రామాలను ఎంపిక చేసుకుని ఇప్పటినుండే ప్రయత్నాలు చేయాలని నిర్ణయించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. శ్రీ అరవపల్లి వీరభద్ర రావు గారు రాష్ట్ర సేంద్రియ వ్యవసాయ అధ్యక్షులు పాల్గొన్నారు. సేంద్రీయ వ్యవసాయం-ద్వారా కనీసం మన కుటుంబానికి సరిపడా పంటలు పండించుకోవాలని వాటి ప్రాముఖ్యతను సమావేశంలో తెలియజేశారు. జిల్లా కార్యదర్శి శ్రీ అబ్బిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రతినెల మూడవ సోమవారం తప్పనిసరిగా జిల్లా కేంద్రంలో జిల్లా సమావేశం నిర్వహించుకొని వాటిని ప్రభుత్వాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకుంటామని తెలియజేశారు.




## ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్లేపల్లి నరేష్ ని గెలిపించండి

### ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల పిలుపు.. నూతన కార్యాలయం ప్రారంభం

సూర్యాపేట, జూన్ 24 (వాయిస్ టుడే ) వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కల్లేపల్లి నరేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డిడ్డి సుధాకర్, ఆమ్ ఆద్మీ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ యం.డి అఫ్జల్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలకు ఏవిధంగా అవినీతి రహిత పరిపాలన అందిస్తుందో తెలంగాణ రాష్ట్రంలో కూడ అవినీతి రహిత పరిపాలన అందిస్తూ ప్రజలందరికి సమానంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేలా కృషి చేస్తామని చెప్పారు. నిరుపేదలకు అండగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో దేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సూర్యాపేట జిల్లా ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లకు తగిన బుద్ధి చెప్పి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి ఆప్ పార్టీ ని ఢిల్లీ , పంజాబ్ తరహాలో పార్టీ ని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మాసీద్, కుత్బుద్దీన్, మహీందర్, చింతమళ్ళ కల్యాణి, జనార్దన్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ - బొమ్మకల్ ఆధ్వర్య లో లయన్ కంటి ఆసుపత్రి రేకుర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారం తో బొమ్మకల్ వాసి నేరెళ్ల లక్ష్మి ఆసుపత్రి నందు కంటి చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చింతల కిషన్ పటేల్, లయన్ బట్టు రాజేందర్ మరియు టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే జులై 6 నుండి సమ్మె

### గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ జిల్లా చైర్మన్ దాసరి పాండు ప్రభుత్వాన్ని హెచ్చరించారు




భువనగిరి (వాయిస్ టుడే): ఈ రోజున గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి నుండి రైతు బజారు వద్ద వరకు మహ ప్రదర్శన తీసి అక్కడ సభ జరగడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ జిల్లా చైర్మన్ దాసరి పాండు జిల్లా కోశాధికారి వద్దెబోయిన వెంకటేశం మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలేదని అనేక రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడానికి ముందుకొస్తున్నారు కానీ గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయడానికి ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేతులు రావట్లేదని వారు ప్రశ్నించారు గ్రామపంచాయతీలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీవో 60 ఆధారంగా విభజన చేసి 15000 19000 20000 చొప్పున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కార్మిక చట్టాలైన ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 51 జీవో రద్దు చేయాలని మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్లను బిల్ కలెక్టర్ ను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని ఇప్పటికే కమిషనర్ గారి ఎంపీడీవోలకు వినతి పత్రాలు ఇచ్చినమని పరిశిఖరం చేయని ఎడల సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారుద. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ జిల్లా కన్వీనర్లు పొట్ట యాదమ్మ గడ్డం ఈశ్వర్ బా0డెల భిక్షం మంద యాదగిరి బాల మల్లయ్య స్వామి కిష్టయ్య రమేష్ బాలయ్య సోమయ్య వెంకటయ్య జంర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

### 20 నాగదేవతల విగ్రహాల ప్రతిష్ట

చిగురుమామిడి: షష్టి తిథిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు అత్యంత వైభవపేతగా అంగరంగ వైభవంగా స్వామివార్లకు పంచామృత సహిత,అభిషేక పూజ కార్యక్రమాలను శ్రీ శ్రీ శ్రీ పూజ్య గురుజీ హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా శనివారం అత్యంత వైభవ పేతంగా నిర్వహించారు.20నాగ దేవతల విగ్రహాలను సైతం ప్రతిష్టించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి హోమ కార్యక్రమాన్ని నిర్వహించి,అన్నదాన వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, జనగాం, జమ్మి కుంట,సిద్దిపేట్,కోహెడ, సైదాపూర్,ఎల్కతుర్తి, భీమదేవరపల్లి,హుస్నాబాద్ గ్రామాల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కౌన్సిలర్ వాలా సుప్రజ నవీన్ రావు, అడ్వకేట్ రాజిరెడ్డి,ఆలయ ధర్మకర్తలు,భక్తులు,కొలుగూరి మోహన్ రెడ్డి,తేరాల అమర్,శివ,స్వామి,గణేష్, వేణు,పాల్గొన్నారు,

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం నియామకం



మేడిపల్లి,జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి):- మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఎం కన్వెన్షన్ హాల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ నియామకం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కల్కూరి ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా చిర్ర శ్రీదర్ రెడ్డి,కోశాదికారిగా ననుబోతు రాము యాదవ్ లతో పాటు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు తమను ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు వారు ఇరువురు మాట్లాడుతూ మేడిపల్లి మండల పరిసర ప్రాంతంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## జులై 6 నుంచి సమ్మె బాటలో పంచాయతీ ఉద్యోగ, కార్మికులు

### - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



జగిత్యాలజిల్లా ప్రతినిధి (జూన్ 24,23)వాయిస్ టుడే : తమ 17 డిమాండ్ల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు జులై 6 నుంచి నిరవధిక సమ్మె బాట పట్టనున్నారని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేఏసీ నాయకులు కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. శనివారం సిఐటియు, ఏఐటియుసి, టిజికెబీయు, ఐఎఫ్టియు నాయకులతో కలిసి కలెక్టర్ ఆఫీసులో సమ్మె పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని మరో 16 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్కు అందజేశామన్నారు. పరిష్కారనికి ఈనెల 21 వ తేదీ ప్రభుత్వానికి చివరి తేదీ అయినా ప్రభుత్వం స్పందంచడం లేదని విధిలేని పరిస్థితిలో ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి పోతున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, ముదుగం రాజలింగు, ఏఐటీయూసీ సెక్రెటరీ అధ్యక్షులు ఎండి ముక్రం, సుతారి రాములు, కే శ్రీనివాస్, రాంబాబు ,సిఐటియు నాయకులు పులి మల్లేష్, చంద్రశేఖర్, జంగిలి ఎల్లయ్య, మామిడిపల్లి గంగన్న, పోచయ్య, రాజయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, జోగవ్వ, రాధ, నర్సుబాయ్ కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవులను రక్షించాలి గోమాతను పూజించాలి అది మన హిందూ ధర్మం ..



చేవెళ్ల...జూన్ 24 (వాయిస్టుడే): శంకర్‌పల్లిలో గోవులను అక్రమ రవాణా చేయడం మరియు గోవులను కబేళాలకు తరలిచకుండా చూడాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ భజరంగ్దళ్ అధ్వర్యంలో శంకర్పల్లి ఎస్ ఐ సంతోష్ రెడ్డీకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపధ్యక్షుడు రంగనాథ్ పంతులు మాట్లాడుతూ గోవులను కాపాడటం మన హిందూ సంస్కృతిలో అనాదిగా వస్తున్న ధర్మం, గోమాతను కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు. గోవులు ఆక్సిజన్ తీసుకొని మనకు అక్సిజన్ ను అందించే స్వభావం ఒక్క గోమాతలోనే ఉంది కాబట్టి గోవులను కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు రంగనాథ్ ,రవితేజ, సతీష్, శ్రీకాంత్, సంజయ్, నిఖిల్, నితిన్, తదితర భజరంగ్దాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ శ్రీ ఎగ్గడి భాస్కర్




జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24(వాయిస్ టుడే): సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930 లేదా డయల్ 100 లకు కాల్ చేయండి.సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చు అని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పరిధిలో గడిచిన వారం రోజులో 23 పిర్యాదులు రావడం జరిగిందని ఈ యొక్క పిర్యాదులో బాధితులు 9,96,827 రూపాయలు కోల్పోవడం జరిగినదని ఈ యొక్క పిర్యాదులో వెంటనే స్పందించి టోల్ ఫ్రీ నెంబర్లు 1930డయల్ 100 లకు కాల్ చేసిన పిర్యాదులో 81,088 రూపాయలు ఫ్రిజ్ చేయడం జరిగిందని కావున జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విదానం పట్ల అవగాహన ఉంటే చాలావరకు నేరాలను తగ్గించవచ్చు అని జిల్లా ఎస్పి తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరాలు చేస్తున్నారు. ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని అతని నుండి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేయడం జరుగుతుంది. భయం ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ, పాన్ కార్డు కానీ, ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారు కావున ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930డయల్ 100 కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలా వరకు తిరిగి పొందేలా చేయవచ్చు అని తెలిపారు.

### తీసుకోవలసిన జాగ్రత్తలు

మీకు లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ? ఆశపడకండి, అనుమానించండి.వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చెయ్యండి.మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.ఇంస్టాగ్రామ్ లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా? మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా? తెలుసుకోండి, మోసపోకండి. సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు. మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు అని ఎస్పీ తెలిపారు.



## ఎమ్మెల్సీ కౌశిక రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం!

గోదావరిఖని, జూన్ 23(వాయిస్ టుడే న్యూస్) ముదిరాజుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం... కుల అహంకారంతో మదమెక్కి యూట్యూబ్ కెమెరామెన్ పై దాడిని ఖండించిన ఖని ముదిరాజ్ కులస్తులు. హుజురాబాద్ లో గత రెండు రోజుల క్రితం యూట్యూబ్ కెమెరామెన్ బండి అజయ్ ముదిరాజ్ పై దాడి చేసి, ముదిరాజ్ కులాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్సి పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాజ్ కులానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన అహంకారాన్ని నిరసిస్తూ గోదావరిఖని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ చెప్పులతో కొడుతూ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని మధునయ్య ముదిరాజ్, సబ్బు మల్లయ్య ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, దబ్బెట శంకర్ ముదిరాజ్, తూడి రాజయ్య ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, శీలం శ్రీను ముదిరాజ్, రావుల స్వరాజ్ ముదిరాజ్, మహేందర్, నీరటి రమేష్, పిట్టల ఇస్తారి, ఓదెల రామస్వామి, గుర్రం సురేష్ ముదిరాజ్, కందుల సతీష్ ముదిరాజ్, మంద శ్రీనివాస్ ముదిరాజ్ పిట్టల సతీష్ ముదిరాజ్ పిట్టల మధు ముదిరాజ్, భునగిరి కుమార్ ముదిరాజ్, మంద రాజేష్ ముదిరాజ్. రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయన చూపు.. ఇద్దరు అంధులకు వెలుగులు..!

### నేత్రదానం చేసిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు

### నేత్రాలను సేకరించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్



పెద్దపల్లి జిల్లా జూన్ 23 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని మెదరిబస్తీ రోడ్డులో నివాసం ఉండే మెరుగు వెంకటి(83) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన నేత్రాలను సమాజ హితం కోసం ఐ బ్యాంక్ కు దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి, హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంకు కు తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కజాంపురం రాజేందర్ మాట్లాడారు. మరణంలోనూ మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన వెంకటి కంటి చూపు సజీవంగా ఉంటుందన్నారు. అపోహలు వీడి నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య మధునమ్మ, కుమారులు, కూతుళ్ళు లక్ష్మణమూర్తి-వసంత, చంద్రశేఖర్-రమాదేవి, కూతుళ్ళు, అల్లుళ్లు చిప్ప సారయ్య-రమాదేవి, వెంగల కుమార్-శారద, మంచికట్ల రమేష్-అనురాధ, మనమళ్ళు, మనమరాళ్లను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేశ్, భీష్మాచారి, చంద్రమౌళి, కే.ఎస్.వాసు, అన్నపూర్ణ, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధి బెణిగోపాల్ త్రివేది అభినందించారు.

## ఆరోగ్యకరమైన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని డాక్టర్. హేమ్రాజ్ సింగ్



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 24, సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వం ఆసుపత్రిలో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను ఆయన అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న నూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో గర్భిణీలకు నార్మల్ డెలివరీలకు అయ్యేందుకు వైద్య సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని నార్మల్ డెలివరీ కానప్పుడు మాత్రమే ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇతర ఆపరేషన్ కూడా ప్రభుత్వ ఆసుపత్రి లో చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చిగురుమామిడి (వాయిస్ టుడే) : తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఆదేశాల అనుసారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిరుమామిడి మండల అధ్యక్షులు పెసర్ రాజేశం గారి ఆధ్వర్యంలో, చిగురు మామిడి బస్టాండ్ ఆవరణలో నిన్నటి రోజున బండి అజయ్ ముదిరాజును, తిడుతూ ముదిరాజ్ జాతిని పురుష పద జాలంతో దూషించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది పాడి కౌశిక్ రెడ్డి గారు ముదిరాజు జాతిని మాట్లాడిన మాటలని వెంటనే వెనక్కి తీసుకోవాలి, ముదిరాజులకు వెంటనే క్షమాపణ చెప్పాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కునచ్చుల మహేందర్, మహాసభ గౌరవ అధ్యక్షులు కాశ బోయిన నరసయ్య,యూత్ అధ్యక్షులు జక్కుల బాబు సుందరగిరి దేవస్థానం చైర్మన్ గందే సంపత్, ఎంపిటిసి మెడబోయిన తిరుపతి సర్పంచి జక్కుల రవి, సర్పంచి సన్నిల వెంకటేష్ సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్, గందే సంతోష్, చిరంజీవి,నారాయణ, జట్టి తిరుపతి, గూళ్ళ బాలయ్య,మహాసభ ఉపాధ్యక్షులు బరిగల సదానందం, ఉప సర్పంచ్ తోట సతీష్ మరియు, పొగాకుల రమేష్ ముదిరాజ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బూత్, మండల స్థాయి కమిటీలను వేయాలని టిపిసిసి ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రేకు వినతి

## భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహింగీర్



భువనగిరి, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నా, నాయకత్వం కార్యకర్తలను ఉపయోగించుకోకపోవడం వల్ల సంస్థాగతంగా పార్టీని నిర్మాణ%శీ% చేయకపోవడం, బూత్ స్థాయి నుండి బ్లాక్ మండల పట్టణ స్థాయిలలో ఉన్న నాయకులు పార్టీని బలోపేతం చేయకపోయినా , గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ పదవులలో ఉండి పనిచేయని నాయకులను పార్టీ పట్ల బలోపేతం చేయని వారిని మార్చకపోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేయలేకపోతున్నామని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహింగీర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇందులో భాగంగా శనివారం టిపిసిసి ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రే ను కలిసి పలు విషయాలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన అందజేశారు. కార్పొరేట్ విధానాన్ని అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చుతున్నా గత 30 సంవత్సరాలకు పైగా భువనగిరి నియోజకవర్గంలో స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో గెలిచినప్పటికీ కూడా అసెంబ్లీ ఎన్నికలలో గ్రూపులను ప్రోత్సహించడం వల్ల, నిజమైన కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ కెసిఆర్ నరేంద్ర మోడీ ల ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమవుతు, ప్రజా సమస్యల పట్ల నిరంతరం స్థానికంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరాడుతున్నప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రూపుల వారీగా విభజిస్తూ పార్టీ కార్యక్రమాల పట్ల పనిచేస్తున్న నాయకులతో చర్చించకుండా సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా తూతూ మంత్రంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వ్యక్తిగత నాయకత్వం పెంపొందించుకోవడం కోసం విభజిస్తూ పాలిస్తున్న నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని, భువనగిరి శాసనసభ నియోజకవర్గంలో పిసిసి నుండి ఇన్చార్జిగా వేసినా రానీయకుండా నియంతలా వ్యవహరిస్తున్న నాయకులపై పార్టీ అధిష్టానం పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా, త్వరలో రానున్న శాసనసభ ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చర్యలు తీసుకొని పార్టీని బలోపేతం చేయుటకు చర్యలు చేపట్టాలని కోరుతూ భువనగిరి నియోజకవర్గంలో గ్రూపులకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకులను బూత్ స్థాయి నుండి బ్లాక్ మండల పట్టణ కమిటీలలో స్థానం కల్పించాలని ఆయన కోరినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్తో పాటు వలిగొండ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి పిసిసి కార్యదర్శి కసుబ శ్రీనివాసరావు జిల్లా కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పడిగెల ప్రదీప్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి మధు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

### రుద్రారంలో పోచమ్మ తల్లి దేవాలయం జీర్ణోదరణ పనులకు ప్రత్యేక పూజలు

పటాన్చెరు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని మతాల ప్రార్థన స్థలాలను అభివృద్ధి చేయడంతో పాటు పరమతసహనాన్ని పెంపొందించడంలో పటాన్చెరు నియోజకవర్గం ఆదర్శంగా నిలుపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు.

పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని మల్లికార్జున నగర్ లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం జీర్ణోద్ధారణ పనులకు శనివారం స్థానిక సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, పార్టీ మండల అధ్యక్షుడు పాండులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జి ఎం ఎస్ ఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం ఇప్పటివరకు 170 కి పైగా దేవాలయాలు నిర్మించి దైవభక్తి చాటుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రుద్రారంలోని పురాతన దేవాలయాలతో పాటు నూతన దేవాలయాల నిర్మాణాలకు ఎల్లప్పుడూ ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింహా, నాయకులు శివయోగెందర్ గౌడ్, నాగరాజు, అరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడోసారి కూడా సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



పటాన్ చెరు(వాయిస్ టుడే): భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి,దర్శించుకుని వేద పండితులు ఇచ్చిన ఆశీర్వచనాన్ని స్వీకరించారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడా తిరుగులేని ఆదిక్యత ప్రదర్శించి మూడోసారి కూడా అధికారం చేపట్టేలా శ్రీరాముడు చూడాలని కోరినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరమన్నారు.

## గడపగడపకు బిజెపిలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి



పటాన్ చెరు(వాయిస్ టుడే): రామచంద్రాపురం పట్టణంలో సాయి నగర్ కాలనీ యందు 281282 బూతుల్లో గడపగడపకు బిజెపిలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ప్రధాని కార్యదర్శి బలరాం, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, భూపాల్ రెడ్డి, రాంబాబు, నారాయణ,రాజు, పెంట రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్లో మంగళవారం ప్రజావాణి




హనుమకొండ(వాయిస్ టుడే): వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు సీపీ రంగనాథ్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ఎవరూ ఫిర్యాదులను అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్కు రావద్దని సీపీ కోరారు. దూర ప్రాంతాల వారు వచ్చి ఇబ్బందులు పడకూడదని ముందుగానే సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

## తూప్రాన్ పోలీసుల ఆధ్వర్యంలో నర్సంపల్లి లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం.

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్: మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు తూప్రాన్ మండలంలో సి.ఐ శ్రీదర్ అద్వర్యంలొ నర్సంపల్లి గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ను నిర్వహించారు. ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్,ఎస్సైలు పోలిస్ సిబ్బంది సిబ్బంది నిర్వహించడం జరిగింది. గ్రామం మొత్తం చెక్ చేసి 35 టూ వీలర్లను సీజ్ చేయడం జరిగింది. తర్వాత గ్రామస్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రత గురించి, స్త్రీలపై జరుగు నేరాల గురించి, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.




## గురుపౌర్ణమి పోస్టర్ను అవిష్కరించిన ఏసీపీ

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకోని సాయి సేవాదళ్ అధ్వర్యంలో వచ్చే 3న నిర్వహించే ఏకనామ మహాయజ్ఞం, అన్నదానంకి సంబంధించిన వాల్ పోస్టర్ను వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆవిష్కరించారు. శనివారం ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించి సాయి సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాస్ వివరాలను వెల్లడిస్తూ జులై 3న వరంగల్ లోని సాయి ధ్యాన మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు.



## మేయర్, కమిషనర్ను కలిసిన క్రెడాయ్ నూతన పాలక వర్గం

వరంగల్: నగరానికి చెందిన క్రెడాయ్ (కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నూతన పాలకవర్గ సభ్యులు శనివారం నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ నూతన పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మనోహర్ పాల్గొన్నారు.

## ఆన్లైన్ గేమ్ లో డబ్బు పోగొట్టుకొని సూసైడ్



వరంగల్(వాయిస్ టుడే) : ఆన్లైన్ గేమ్ లో డబ్బులు పోగుట్టుకున్న యువకుడు సూసైడ్ చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేటలో జరిగింది. గ్రామానికి చెందిన భాషబోయిన ఉదయ్ (20) అనే యువకుడు శనివారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా ఆన్లైన్ గేమ్ ఆడగా రూ.40వేలు పోగొట్టుకున్నాడు. దీంతో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

## సిఎం కేసీఆర్ని కలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



పరకాల (వాయిస్ టుడే): నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని సిఎం కేసీఆర్ ని కోరినట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ని ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన నడికుడ, దామెర పోలీస్ స్టేషన్లకు భవనాలు,పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర గీసుగొండ, సంగెం మండలాలకు మరియు గ్రామాలకు అనుసంధానంగా ఉండే రహదారుల పునరుద్ధరణకు, కొత్త రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిఎం కేసీఆర్ ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.సిఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

## హుజూర్నగర్ పెట్రోల్ బంకులో కల్తీ



హుజూర్నగర్ జూన్ 24 (వాయిస్ టుడే): హుజూర్నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డు లో గల ఎస్సార్ పెట్రోల్ బంకులో కల్తీ . శనివారం ఉదయం పట్టణానికి చెందిన గోపి అనే యువకుడు లింగగిరి రోడ్డు లోని ఎస్ఆర్ బంకులోకి పెట్రోల్ కొట్టించేందుకు . పెట్రోల్ కొట్టిస్తున్న సమయంలో బంకునుండి పెట్రోల్ బదులు నీళ్లు రావడంతో బాధితుడు పెట్రోల్ బంక్ యజమానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు బంకులో కల్తీ చేస్తూ వినియోగదారులను ఇబ్బందులు గురి చేస్తున్నారని . దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం . బంకు యజమాన్యం బాధితుని దూషించడంతో గోపి అనే యువకుడు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు . దీంతో అంబేద్కర్ కాలనీకి చెందిన 100 మంది యువకులు బంకు వద్దకు వచ్చి బంకు యజమాని . ఈ సమయంలో ఇరు వర్గాల మధ్య చోటుచేసుకుంది. పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల ఎస్సార్ పెట్రోల్ బంక్ లో గత కొద్ది రోజులుగా కల్తీ పెట్రోల్ అమ్ముతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో గ్రామానికి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు వచ్చి బంకు యజమాని చేత సారీ చెప్పించారు. జరిగిన నష్టానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇరువర్గాల మధ్య రాజీ కుదిరించారు.ద

## హత్య కేసులో 8 మందికి యావజ్జీవ శిక్ష ఒక్కొక్కరికి 4,500 జరిమానా

### శిక్షకు గురైన వారిలో ముగ్గురు మహిళలు

### సంచలన తీర్పు ఇచ్చిన జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి మారుతీ దేవి

భువనగిరి, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి):–ఓ వ్యక్తి హత్య కేసులో 8 మంది నిందితులకు యావజీవ కారాగార శిక్ష తోపాటు ఒక్కొక్కరికి 4500 జరిమానా విధిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి కే మారుతీ దేవి సంచలన తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ఐలయ్య, శిక్ష పడ్డ నిందితులు చిన్నాన్న, పెదనాన్నలకు చెందిన కొడుకులు. 2020 సంవత్సరంలో రెండు కుటుంబాల మధ్య ఇంటి ప్రహార గోడ నిర్మాణంలో జరిగిన ఘర్షణలో పాలివాన్లు పారతో దాడి చేయడంతో తలకు తీవ్రమైన గాయమై గాంధీ ఆసుపత్రిలో చికిత్స వంతు మృతి చెందాడు. రాజాపేట పోలీసులు ఐలయ్య, నరసయ్య, యాదగిరి, కుమార్, స్వామి, లక్ష్మి, అరుణ, లక్ష్మి లపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు అనంతరం బెయిల్ పై నిందితులు బయటికి వచ్చారు మూడు సంవత్సరాలు కేసు నడిచిన అనంతరం శుక్రవారం జిల్లా సెషన్ కోర్టు జడ్జి పై విధంగా తీర్పునిచ్చారు.

## జులై 1న పబ్లిక్ సర్వీస్ పరీక్షలు

### భువనగిరి డివిజన్లో 70 పరీక్ష కేంద్రాలు

### పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

భువనగిరి, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి) : జూలై 1వ తేదీన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ – IV పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూలై 1 తేదీన ఉదయము 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు,మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందు కోసం జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, మరియు కాలేజీలలో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. భువనగిరి డివిజనులో భువనగిరిలో (35), బీబీనగర్ (1), ఆలేరు (6), యాదగిరిగుట్ట(3), మోత్కూర్(1), రాజాపేట(1), బొమ్మలరామారం(1), రామన్నపేట(2), వలిగొండ (2), చౌటుప్పల్ (15), పోచంపల్లి (3), మండలాలలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదని, ఇట్టి పరీక్షకు సుమారుగా 19,800 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు.

## కోదాడలో జోయాలుక్కాస్ ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం



కోదాడ ,జూన్24( వాయిస్ టుడే): ప్రముఖ బంగారు,వజ్రాభరణాల రిటైల్ షోరూమ్ లో ఒకటైన జోయాలుక్కాస్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శన మరియు అమ్మకములను కోదాడలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో కోదాడ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... జోయాలుక్కాస్ వంటి షో రూమ్ లలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్,విజయవాడ వంటి నగరాలకు వెళ్ళనవసరం లేకుండా కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్లతో ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల బంగారు, వజ్ర ఆభరణాలను తిలకించారు. వినియోగదారులకు ప్రతి సందర్భానికి సరిపడే ఆభరణాలను నేటి నుండి మూడు రోజులపాటు 24,25,26 తేదీలలో డైమండ్, గోల్డ్, ప్లాటినం, సిల్వర్ సరికొత్త డిజైన్లతో ప్రదర్శన మరియు అమ్మకాలు అందుబాటులో ఉంటాయని ప్రతి వస్తువు కొనుగోలుపై ప్రత్యేకమైన ఆఫర్లతో విక్రయిస్తున్నందున కోదాడ పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ రీజనల్ హెడ్ రాబిన్ తంబి,స్టోర్ మేనేజర్ మణికంఠ, మార్కెటింగ్ ఇన్చార్జ్ శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.